# ధన్యుడు

## పాఠ్య సందర్భం

హిరణ్యకుడు అనే మూషికరాజు, చిత్రగ్రీవుడు అనే పావురాల రాజుకు స్నేహితుడు. హిరణ్యకుడు ఒకసారి వలలో చిక్కుకున్న చిత్రగ్రీవుడినీ, అతడి అనుచరులయిన పావురాలనూ వల కొరికి రక్షించాడు. అలా రక్షించడాన్ని "లఘువతనకుడు" అనే కాకి చూచింది. ఎంతో నచ్చచెప్పి లఘుపతనకుడు హిరణ్యకుడితో స్నేహం చేశాడు. కొంత కాలానికి లఘుపతనకుడు తనకు ఆ అరణ్యంలో తిండి దొరకడం లేదనీ, దండకారణ్యంలో కర్పూరగౌరం అనే సరస్సులో తన స్నేహితుడు మంథరుడు అనే కూర్మరాజు (తాబేలు) ఉన్నాడనీ, అతడు తనకు చేపలు వగైరా ఆహారం ఇస్తాడనీ లఘుపతనకుడు హిరణ్యకుడు మంథరుడి దగ్గరకు వెళ్ళారు. మంథరుడు వారికి ఆతిథ్యమిచ్చాడు. లఘుపతనకుడు హిరణ్యకుని (ఎలుకను) గౌరవించుమని మంథరుడికి చెప్పాడు. అప్పుడు మంథరుడు, హిరణ్యకుడు నిర్జన వనంలో నివసించడానికి గల కారణాన్ని అడిగాడు. హిరణ్యకుడు మంథరునకు తన వనవాస వృత్తాంతాన్ని చెప్పడంతో మన పాఠం మొదలయ్యింది.

## ఉద్దేశం

మంచి స్నేహితులను కలిస్తే, ఆ కలయిక మన జీవితాన్ని ఒక చక్కని దారివైపునకు తిప్పుతుంది. అందుకే ఎప్పుడూ మంచి స్నేహితులను కలిగియుండాలని మన పెద్దవాళ్లు మనకు చెపుతారు. మంచి స్నేహితులతో సాంగత్యం మనకు మేలు చేస్తుందనీ, సత్పురుషులతో కలయిక ఎప్పటికీ మంచిది అనీ చెప్పడమే ఈ పాఠం ఉద్దేశం.

## పాఠ్యభాగ వివరాలు

ఈ పాఠ్యాంశం కథా ప్రక్రియకు చెందింది. సంస్కృత భాషలో విష్ణుశర్మ రచించిన "పంచతంత్రం" ప్రపంచ ప్రసిద్ధి పొందింది. దాన్ని అనుసరించి అనేక గ్రంథాలు వచ్చాయి. వాటిలో లక్ష్మీనారాయణ పండితుడు రచించిన "హితోపదేశం" ఒకటి.

'హితోపదేశం' ఆధారంగా చిన్నయసూరి నీతిచంద్రికను తెలుగులో రచించాడు. నీతిచంద్రిక గ్రాంథిక వచనంలో రచింపబడింది.

ఈ నీతిచంద్రికలో పశువులు, పక్షులు మొదలయిన జంతువులే పాత్రలుగా ఉండి, నీతిని బోధించే కథలు ఉన్నాయి. ప్రస్తుత పాఠ్యాంశం 'నీతిచంద్రిక'లోని 'మిత్రలాభం' నుండి గ్రహింపబడింది.

## పదాలు - అర్థాలు

| | | |
|---|---|---|
| పెక్కండ్రు | = | చాలామంది |
| వాసము | = | నివాసం |
| పరివ్రాజకుడు | = | సన్యాసి |
| చిలుక కొయ్య | = | బుట్టలు, సంచులు తగిలించుకోవడానికి గోడకు బిగించిన చిన్న కొయ్య ముక్క |
| సద్దు | = | శబ్దము |
| భక్షించు | = | తిను |
| గిలుకకఱ్ఱ | = | గిలక తగిలించి, కదిలించినప్పుడల్లా శబ్దం వచ్చే కఱ్ఱ |
| ఉపద్రవము | = | ప్రమాదం |
| పొడవు | = | ఎత్తు |
| నిమిత్తము | = | కారణము |
| తడవులబట్టి | = | చాలా కాలము నుండి |
| లాగ | = | కన్నము |
| తావు | = | స్థానము |
| చిరకాల + ఉప + ఆర్జితము | = | చాలా కాలము నుండి సంపాదించిన |
| సత్త్వ + ఉత్సాహములు | = | బలం, ఉత్సాహం |
| నానాడు | = | రోజురోజుకి |
| కృశించి | = | చిక్కిపోయి |

www.sakshieducation.com

| | | |
|---|---|---|
| నిధానము | = | పాతర |
| మూషికము | = | ఎలుక |
| తొంటి | = | పూర్వపు |
| జవసత్త్వములు | = | వేగం, బలం |
| ఉడిగి | = | నశించి |
| సామ్యమును | = | పోలికను |
| అర్థపరిహీనునకు | = | ధనం లేని వాడికి |
| ఖేదము | = | దుఃఖం |
| నిదాఘనదీ పూరములు | = | వేసవి కాలములో నదిలోని నీటిలాగా |
| మేధాసంపత్తి | = | తెలివితేటలనే సంపద |
| లాతివాడు | = | ఇతరుడు |
| విరహితుడు | = | లేనివాడు |
| శూన్యము | = | ఖాళీ |
| దారిద్ర్యము | = | పేదరికం |
| ఆపాతయాతనావహము | = | పడిపోయేదాకా కష్టపెట్టేది |
| యావత్ + జీవము | = | బ్రతికినంతకాలం |
| వేదనాకరము | = | బాధ కలిగించేది |
| వచోధోరణి | = | మాటతీరు |
| తొంటివాడు | = | ప్రథముడు |
| ధనమును + పాసిన | = | డబ్బు పోయిన |
| లాతివాడు | = | పరాయివాడు |
| ఖిన్నుడు | = | దుఃఖించేవాడు |
| చెప్పికోలు | = | చెప్పడం |
| అర్థనాశము | = | డబ్బుపోవడం |
| మనస్తాపము | = | మనస్సులో బాధ |
| దుశ్చరితము | = | చెడు శీలం |
| వంచనము | = | మోసం |
| పరాభవము | = | అవమానం |
| ప్రకాశింపజేయ దగదు | = | వెల్లడి చేయగూడదు |
| దైవానుకూల్యము | = | దేవుడి అనుకూలత |
| పౌరుషము | = | పురుష ప్రయత్నం |
| మానవంతుడు | = | పరువు గలవాడు |
| కుసుమస్తబకము | = | పూలగుత్తి |
| మూర్ధము | = | శిరస్సుపైన |
| సమసిపోవు | = | నశించిపోవు |
| యాచన | = | బిచ్చమెత్తడం |
| గర్హితము | = | నిందింపదగినది |
| ప్రుక్కడి | = | నీచుడు |
| తొఱగుట | = | తొలగిపోవడం |
| అనృతము | = | అబద్ధం |
| తిరియుట | = | బిచ్చమెత్తుట |
| పెట్టుపోతలు | = | ఆహారం పెట్టడం, నీరు ఇవ్వడం |
| ఉనికి | = | స్థానం |
| నింద్యము | = | హీనమైనది |

www.sakshieducation.com

| | | |
|---|---|---|
| లోభము త్రిప్పులు | = | అధిక కాంక్షలు |
| అర్థసంగ్రహము | = | డబ్బు సంపాదించడం |
| మోహము | = | వలపు |
| ఉత్పాదించు | = | పుట్టించు |
| జ్వలనము | = | మంట |
| స్వాశ్రయము | = | తనపై తానే ఆధారపడటం |
| పాత కాపు | = | ఎంతో కాలం నుండి ఉన్నవాడు |
| చింతించు | = | ఆలోచించు |
| తత్‌వర్జనము | = | దాన్ని విడవడం |
| దిగనాడు | = | వదిలిపెట్టు |
| ఉదరము | = | పొట్ట |
| ప్రాప్తలాభము | = | లభించింది |
| సుఖి | = | సుఖపడేవాడు |
| తత్తత్ కర్మాను రూపము | = | వారి వారి కర్మలకు అనుగుణం |
| దేహి | = | శరీరం గల |
| ప్రయాసపాటు | = | ప్రయత్నం చేయి |
| నిరర్థకము | = | నిరుపయోగం |
| త్రావు | = | స్థానం |
| కాణాచి | = | నిలయము |
| చెడగరపు బోదకఱ్ఱమోదులు | = | క్రూరమైనగట్టి కర్ర దెబ్బలు |
| విజన | = | జనం లేని |
| శిలాంతరాళము | = | రాతిలోపల |
| నిర్జనవనము | = | జనం లేని అడవి |
| పడియనీరు | = | కుంటలో నీరు |
| సత్సంగతి | = | మంచి వారి స్నేహం |
| అమృతతుల్యము | = | అమృతంతో సమానం |
| కవ్యామృతరసపానము | = | కావ్యం అనే అమృతాన్ని తాగడం |
| సజ్జనసంగతి | = | మంచి వారి స్నేహం |

**ఆలోచించండి - చెప్పండి**

1. ఎక్కడి ఎలుక? ఎక్కడి చిలుకకొయ్య? అనడంలో అంతరార్థం ఏమై ఉంటుంది?

జ. "ఎక్కడి ఎలుక?" అంటే, ఎలుక ఎక్కడో భూమిలో కన్నం లోపల దాగి ఉంటుంది. "ఎక్కడి చిలుక కొయ్య?" అంటే, చిలుక కొయ్య ఎంతో ఎత్తుగా గోడకు బిగించి ఉంటుంది.

భూమిలో ఎక్కడో ఉన్న ఎలుకకు, ఎత్తుగా గోడ మీద ఉన్న చిలుక కొయ్య మీదికి ఎగురగల బలం ఉండదు అని దాని అంతరార్థం.

2. "ధనము సర్వశ్రేయములకు నిదానము" మీ అభిప్రాయం చెప్పండి.

జ. ధనం అన్ని శుభాలకు మూలం. అనగా డబ్బులు ఉంటేనే, దానివల్ల అన్ని మేళ్లూ సంభవిస్తాయి. ధనం ఉంటే వ్యాపారం చేయవచ్చు. విద్య చదువుకోవచ్చు. ఉద్యోగం పొందవచ్చు. పెట్టుబడులు పెట్టి లాభాలు సంపాదించవచ్చు. పిల్లలను బాగా పెంచవచ్చు. వ్యవసాయం లాభసాటిగా చేయవచ్చు. అందుకే "ధనమూలం ఇదం జగత్" అంటారు.

2. "దారిద్ర్యము సర్వశూన్యము" అనే మాటను బట్టి మీకేమి అర్థమయ్యింది?

జ. దారిద్ర్యము అంటే బీదతనము. సర్వశూన్యము అంటే ఏమి లేనిది. అంటే ఇంటిలో పదార్థాలు లేకుండా పోతాయి. అందువల్ల సుఖసంతోషాలు పోతాయి. దుఃఖం కలుగుతుంది. భార్యాబిడ్డలకు, కడుపునిండా తిండి పెట్టలేం. కాబట్టి దారిద్ర్యం అన్నింటినీ లేకుండా చేస్తుందని భావం.

3. 'ఆశ దిగనాడినవాడే సత్పురుషుడు' – ఎట్లు?

జ. 'ఆశ' అంటే కోరిక. అత్యాశ అనగా ధనలోభం. ధనలోభం అన్ని ఆపదలకు మూలం. ఆశను విడిచిపెట్టడాన్ని మించిన సుఖం లోకంలో ఉండదు. దురాశ వల్ల దుఃఖం కలుగుతుంది.

1) దురాశ ఎట్టి దురాగతాలకయినా దారితీస్తుంది.
2) దురాశ దుఃఖానికి; నిరాశ సుఖానికి హేతువు. కాబట్టి ఆశను విడిచిన వాడే మంచివాడు.

4. 'ధనహీనుడై నలుగురిలో ఉండరాదు. ఎందుకు?

జ. ధనహీనుడు అంటే డబ్బులేనివాడు. అటువంటివాడికి సంఘంలో తగిన గౌరవం ఉండదు. అటువంటివాడు డబ్బు ఉన్న వారితో సమంగా తినలేడు. బట్టలు కట్టుకోలేడు. ఆడంబరంగా మెలగలేడు. అటువంటి బీదవాడిని సంఘం తక్కువగా చూస్తుంది. కాబట్టి వాడు నలుగురిలో ఉండరాదు.

3. 'మనస్సు గట్టిపరచుకోవటం' అంటే ఏమిటి?

జ. మనస్సు చంచలమైనది. అది ఇష్టం వచ్చినట్లు సంచరిస్తుంది. గట్టి పరచుకోవడం అంటే మనస్సును దృఢం చేసికోవడం, నిశ్చయం చేసుకోవడం అని అర్థం.

4. 'చచ్చిన తరి వెంట రాబోదు' అనడంలో మీకేమి అర్థమయ్యింది?

జ. మనిషి చచ్చిపోయే సమయంలో అతడు సంపాదించిన ధనం వగైరా అతడి వెంట వెళ్ళదు. కాబట్టి తాను ధనాన్ని హాయిగా వెచ్చించి, కడుపు నిండా తినాలి. ఇతరులకు ఇంత పెట్టాలి. ఇతరులకు ఇవ్వక, తాను తినక, దాచిన డబ్బు చచ్చిపోయేటప్పుడు ఆ వ్యక్తి వెంట వెళ్ళదు అని నాకు తెలిసింది.

**ఇవి చేయండి**

**అవగాహన – ప్రతిస్పందన**

1. చూడాకర్ణుని మాటలను బట్టి మీకు అర్థమైన విషయమేమి? దానిపై మీ అభిప్రాయమేమిటో చెప్పండి.

జ. చూడాకర్ణుడు ధనం ఉన్నవాడే బలవంతుడు, పండితులు అనీ, ధనం లేనివాడి జీవితం వ్యర్థమనీ చెప్పాడు. ధనం లేని వాడికి చెప్పుడూ దుఃఖం కలుగుతుందనీ, దుఃఖం వల్ల బుద్ధిహీనత కలుగుతుందనీ, దానివల్ల అన్ని కార్యాలు చెడిపోతాయనీ చెప్పాడు. దారిద్ర్యం కంటే మరణం మంచిదని, దరిద్రం వల్ల జీవితమంతా బాధాకరమనీ చెప్పాడు.

చూడాకర్ణుని మాటలను బట్టి మనిషికి ధనం ముఖ్యమని, ధనం లేక దారిద్ర్యం సంభవిస్తే అది చాలా బాధాకరమనీ నాకు అర్థమయ్యింది.

నేను కూడా ధనం ముఖ్యమనీ, దారిద్ర్యాన్ని అనుభవించడం కష్టమనీ అభిప్రాయపడుతున్నాను. కానీ, ధన సంపాదన కోసం తప్పుడు దారులు తొక్కరాదనీ, అవినీతిగా సంపాదించరాదనీ, ఉన్న ధనంతో తృప్తిపడడం ముఖ్యమనీ నా అభిప్రాయం.

2. "ఆహా! ధనలోభము సర్వయాపదలకు మూలము కదా!" ఈ విషయాన్ని సమర్థిస్తూ, వ్యతిరేకిస్తూ మీ అభిప్రాయాలు చెప్పండి.

జ. ధనలోభం అంటే డబ్బుపై అత్యాశ.ధనం ఎక్కువగా సంపాదించి పోగుచేయాలనే దురాశను 'లోభం' అంటారు. కుటుంబాన్ని పోషించుకోవడానికి డబ్బు కావాలి. ఈ లోకం అంతా ధనం మీదే ఆధారపడి ఉంది. ధనం సంపాదించి దానధర్మాలు చేసి పుణ్యం సంపాదించుకోవాలి. తమ పిల్లలకు చదువు చెప్పించి, వారిని పెద్ద వారిని చేసి పెళ్ళిళ్లు చేయాలి. కాబట్టి ధనసంపాదన అందరికీ ముఖ్యమైనదే. కానీ, ధన లోభం మాత్రం పనికి రాదు. సంపాదించిన ధనాన్ని ఖర్చుపెట్టి తినకుండా దాస్తే, దాన్ని దొంగలు ఎత్తుకెళతారు. ఎవరైతే ధనలోభంతో కటకటాలు లెక్కిస్తున్నారు. ధనాన్ని దాచడం కూడా కష్టం. ఆ ధనాన్ని ఎవరైనా దొంగిలిస్తారేమో అని వారికి భయంగా ఉంటుంది. అత్యాశకు పోతే సమూలంగా నాశనం అవుతుంది. కాబట్టి ధనలోభం వల్ల ఆపదలు వస్తాయి అన్న మాట సమర్థనీయమే.

**3. ఈ పాఠానికి పెట్టిన శీర్షికను విశ్లేషిస్తూ చెప్పండి.**

జ. ఈ పాఠానికి ఉన్న శీర్షిక పేరు 'ధన్యుడు'. "ఉదరముకయి పరుల గోజక, ప్రాప్తలాభమునకు సంతోషించువాడు ఒక్కడే లోకమందు ధన్యుడు" అని హిరణ్యకుడు నిశ్చయించుకొని, నిర్జనారణ్యంలో (జనులు లేని అడవిలో) నివాసం చేశాడు.

పొట్ట కోసం ఇతరులను పట్టి పీడించకుండా, తనకు లభించిన దానితో తృప్తిపడి, సంతోషపడేవాడు ధన్యుడని హిరణ్యకుడి అభిప్రాయం. ఇది చక్కని అభిప్రాయం. మనలను పుట్టించిన భగవంతుడే మనకు కావలసిన దానిని ఇస్తాడు. అందువల్ల మన పొట్టను పోషించుకోవడం కోసం ఇతరుల కాళ్ల మీద పడి వారిని యాచించనక్కరలేదు.

రాతిలోని కప్పను సైతం దయామయుడైన భగవంతుడు రక్షిస్తున్నాడు. మనం చేసుకున్న కర్మలను బట్టి మనకు దుఃఖాలు వచ్చినట్లే కోరకుండానే సుఖాలూ వస్తాయి.

హిరణ్యకుడు అనే ఎలుక మొదట ధన లోభంతో సంచరించింది. చివరకు సన్యాసి కర్రదెబ్బ తగిలి, తెలివి తెచ్చుకొని, మనుష్యులు లేని అడవిలో నివసించింది. చివరకు లఘుసంతకం సహాయంతో మంథరుడనే కూర్మరాజు మైత్రిని సంపాదించింది. తమకు దొరికిన దానితో ముగ్గురమూ కలిసి సుఖంగా ఉందామని మంథరుడు హిరణ్యకునితో నచ్చ చెప్పాడు.

మంథరుడి అమృతం వంటి మాటల వల్ల తన తాపం పోయిందనీ, తాను ధన్యుడిని అయ్యాననీ హిరణ్యకుడు అనుకున్నాడు. కాబట్టి 'ధన్యుడ' అనే శీర్షిక, ఈ పాఠానికి సరిపోతుంది.

**4. ఈ క్రింది వాక్యాలు ఎవరు, ఎవరితో అన్నారో గుర్తించి వ్రాయండి.**

అ) "అనృతమాడుట కంటె మౌనము మేలు"

జ. "అనృతమాడుట కంటె మౌనము మేలు" అనగా అబద్ధం చెప్పడం కంటె మాట్లాడకుండా ఉండడం మంచిది. చూడాకర్ణుడి మాటలను విని, హిరణ్యకుడు తనలో తాను ఈ మాటలు అనుకున్నాడు.

ఆ) 'దీనికేమైనను నిమిత్తము లేక మానదు'.

జ. 'దీనికేమైనను నిమిత్తము లేక మానదు' అనే వాక్యాన్ని వీణాకర్ణుడు అనే పరివ్రాజకుడు అతనికి మిత్రుడయిన చూడాకర్ణుడితో అన్నాడు.

చిన్న ఎలుక ఎత్తైన చిలుక కొయ్య మీదికి ఎగరడానికి ఏదో కారణం ఉండి ఉంటుందని వీణాకర్ణుడు చూడాకర్ణునికి చెప్పాడు.

ఇ) 'సత్సంగతి కంటె లోకమందు మేలేదియు లేదు".

జ. "సత్సంగతి కంటే లోకమందు మేలేదియే లేదు" అనే వాక్యాన్ని హిరణ్యకుడు అనే ఎలుక, మంథరుడు అనే తాబేలుతో అన్నాడు. మంచివారితో స్నేహం కంటె మంచిది లోకంలో మరేదీ ఉండదు అని దీని భావం.

**5. ఈ క్రింది పద్యాన్ని చదివి సూచనల ఆధారంగా భావాన్ని వ్రాయండి.**

"ఒక్కఁడె చాలు నిశ్చల బలోన్నతుఁడెంతటి కార్యమైన దాఁ
జక్కనొనర్పఁగౌరవు లసంఖ్యులు పట్టిన ధేనుకోటులం
జిక్కగ నీక తత్ప్రబలసేన ననేక శిలీముఖంబులన్
మొక్కవడంగజేసి తుదముట్టఁడె యొక్క కిరీటి భాస్కరా!

భావం : ..................ఎంతటి పని ఐనా..................ఆవుల మందను..................తన బాణాలతో ఆ బలమైన.................. అర్జునుడే కదా!

జ. పద్యభావం : స్థిరమైన భుజబలం గల ఒక్కడె ఎంతటి పని ఐనా సాధించగలడు. కౌరవులు చాలామంది కూడి ఆవుల మందను తోలుకొనిపోవుచుండగా, ఎదిరించి తన బాణాలతో ఆ బలమైన సైన్యాన్ని ఓడించినది ఒక్క అర్జునుడే కదా!

**6. చూడాకర్ణునికి, వీణాకర్ణునికి మధ్య జరిగిన సంభాషణను వ్రాయండి.**

జ. చూడాకర్ణుడు, వీణాకర్ణుడు అనే సన్యాసులు ఇద్దరూ, స్నేహితులు. ఒకసారి వీణాకర్ణుడు చూడాకర్ణుడి ఇంటికి వచ్చాడు. చూడాకర్ణుడు పైకి చూస్తూ గిలుక కఱ్ఱతో నేలమీద మాటిమాటికీ కొడుతున్నాడు. వీణాకర్ణుడు "ఏమిటి? పైకి చూస్తూ నేలమీద కొడుతున్నావు?" అని చూడాకర్ణుని అడిగాడు.

ఒక ఎలుక రోజూ చిలుక కొయ్యమీదికి ఎగిరి, అక్కడ పాత్రలో పెట్టుకున్న అన్నాన్ని తినిపోతోందని, దాని బాధ తనకు ఎక్కువగా ఉందనీ చూడాకర్ణుడు మిత్రుడితో అన్నాడు.

ఆ మాటలు విని, "ఎలుక ఏమిటి? చిలుక కొయ్య మీదికి ఎగరడం ఏమిటి? ఇంత చిన్న జంతువు అంత ఎత్తు ఎగరడానికి దానికి బలం ఎక్కడి నుండి వచ్చింది? దీని వెనుక ఏదో కారణం తప్పక ఉండి ఉంటుంది" అని వీణాకర్ణుడు అన్నాడు.

అప్పుడు "ఆ ఎలుక చాలాకాలం నుండి ఈ కన్నంలో ఉంటోంది. దీనికి కారణం తెలియదు. ఈ కన్నం త్రవ్వి చూస్తాను" అని చూడాకర్ణుడు వీణాకర్ణునితో చెప్పాడు.

**వ్యక్తీకరణ - సృజనాత్మకత**

**క్రింది ప్రశ్నలకు ఐదేసి వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.**

1. "సంసార విషవృక్షమునకు రెండు ఫలము లమృతతుల్యములు". పాఠాన్ని ఆధారంగా చేసుకొని దీని గురించి వివరించండి.

జ. "సంసార విషవృక్షమునకు రెండు ఫలములు అమృత తుల్యములు" అనగా సంసారం అనేది విషవృక్షం లాంటిది. దానికి అమృతంతో సమానాలయిన రెండు ఫలాలు ఉన్నాయి. విషవృక్షంలో విషం ఉంటుంది. అలాగే సంసారంలో ఎన్నో కష్టాలు, బాధలు, అసౌఖ్యములు ఉంటాయి. విషవృక్షం వంటి సంసారాన్ని అమృతంలా చేసే రెండు పండ్లు ఉన్నాయి.

అందులో మొదటిది కావ్యామృత రసపానము. రెండవది సజ్జన సాంగత్యము. భారత, భాగవతాల వంటి కావ్యాలలోని అమృతం వంటి రసాన్ని త్రాగడం అనగా వాటిని చదవడం, వినడం చేయాలి. రెండవది సజ్జన సంగతి. అనగా మంచివారితో సాంగత్యం చేయాలి. పైన చెప్పిన రెండింటివల్ల విషం వంటి సంసారంలో కష్టాలు పోయి, అమృత ఫలాల వంటి సుఖాలు సిద్ధిస్తాయి అని భావం.

హిరణ్యకుడికి మంథరుడి వంటి సజ్జన సాంగత్యం లభించింది. కాబట్టి మంథరుడి ఆశ్రయం హిరణ్యకుడికి స్వర్గంలా ఉందని భావం.

2. "అర్థనాశం, మనస్తాపం, గృహమందలి దుశ్చరితం, వంచన, పరాభవం" ఈ పదాల గురించి మీరు ఏ రకంగా అర్థం చేసుకున్నారో సోదాహరణంగా రాయండి.

జ. 1) 'అర్థనాశం' అంటే ధనం నశించడం. వ్యాపారం, వ్యవసాయం వంటి వాటిలో మనకు నష్టం రావడం. మనకు ఉన్న డబ్బు పోవడం వంటిది.

2) 'మనస్తాపం' అంటే మనస్సులో దుఃఖం కుటుంబంలోని వారి విషయంలోనో, స్నేహితుల, బంధువుల విషయంలోనో మనకు బాధ ఉండవచ్చు. కష్టం కలుగవచ్చు. భార్యాపుత్రులకు వ్యాధులు రావడం వంటిది.

3) 'గృహమందలి దుశ్చరితం' అనగా మన ఇంట్లోని వారు ఏదయినా తప్పు చేయవచ్చు. మన పిల్లలు తప్పులు చేయవచ్చు. వారు చెడు మార్గాలు పట్టవచ్చు. కుమార్తె పరపురుషునితో లేచిపోవడం వంటిది.

4) 'వంచన' అంటే మోసం. మనం చేసే పనులలో ఎవరైనా మనలను మోసం చేయవచ్చు. లేదా మనమే ఎవరినైనా మోసం చేయవచ్చు. అప్పు తీసుకువెళ్ళినవాడు బాకీ తీర్చానని మోసం చేయవచ్చు.

5) 'పరాభవం' అంటే అవమానం. మనకు మన శత్రువుల వల్ల అవమానం కలుగవచ్చు. మన శత్రువులు మనలను జయించి లొంగదీసుకోవచ్చు. ఆఫీసులో పై అధికారి మందలించడం వంటిది. పైన చెప్పిన ఐదింటినీ, ఎప్పుడూ మనం ఇతరులకు తెలియపరచకూడదు. వాటిని రహస్యంగా ఇతరులకు తెలియకుండా జాగ్రత్తపడాలి.

3. "వివేకహీనుడయిన ప్రభువును సేవించుటకంటె వనవాస ముత్తమం" దీని ఔచిత్యాన్ని గురించి చర్చించండి.

జ. 'వివేకహీనుడయిన ప్రభువు' అంటే ఏది మంచో, ఏది చెడ్డో గ్రహింపలేని రాజు అని అర్థం. మంచి చెడ్డలు గ్రహింపలేని రాజును సేవించి, అతని కొలువులో పనిచేయడం కంటె 'వనవాసం' అంటే అడవిలో ఉండడం మంచిది.

రాజును సేవించి ఆయన కొలువులో ఉద్యోగం చేయడం చాలా గొప్ప విషయం. అటువంటి వారికి రాజాస్థాన ఉద్యోగి అనే గౌరవం దొరుకుతుంది. అయితే రాజులు అందరూ వివేకం గలవారై ఉండరు.

ఒక ఉద్యోగి కష్టపడి కొంచెం ఆలస్యంగానైనా రాజు చెప్పిన పని చేసుకొని రావాలి. అలా కార్యం సాధించుకు వచ్చిన సేవకుడిని పని చేయడంలో ఆలస్యం అయ్యిందని రాజు శిక్షించాడంటే, అతడు వివేకహీనుడు అనే చెప్పాలి. అటువంటి వివేకం లేని రాజు వద్ద ఉద్యోగం చేసి, ధనం, గౌరవం సంపాదించడం కన్నా, హాయిగా అడవిలో దొరికే ఏ కాయో, పండో తింటూ, అడవిలోనే బ్రతకడం అనేది మంచిపని అని చెప్పడంలో ఔచిత్యం ఉంది.

4. ఈ పాఠంలోని కథన విధానాన్ని, రచయిత రచనా విధానాన్ని ప్రశంసిస్తూ వ్రాయండి.

జ. 'ధన్యుడు' అనే ఈ పాఠాన్ని పరవస్తు చిన్నయసూరి రచించాడు. ఈ పాఠం ఆయన రచించిన నీతిచంద్రికలోని 'మిత్రలాభం' లోనిది.

చిన్నయసూరి నీతిచంద్రిక వచన రచనలో 'కావ్య భాషా శైలిని' ఆదరించాడు. చిన్నయసూరి "బాలవ్యాకరణం" రాశాడు. ఆ వ్యాకరణం అందరికీ శిరోధార్యం అయ్యింది. అందువల్ల వచనశైలి గ్రాంథికానికి మారిపోయింది. ఈ పాఠంలోని వచన రచనాశైలి "కావ్యశైలి".

ఈ పాఠంలో సూరి కథను చెప్పడంలో సమత, వేగం ఉన్నాయి. వాక్యనిర్మాణ పద్ధతిలో "పద గుంఫన శైలి" కనబడుతుంది. నానార్థపదాలు, పర్యాయ పదాలు ఎక్కువగా వాడబడ్డాయి. పదాల ఎన్నికలో సైతం అర్థం, రసం మొదలయిన వాటికి చిన్నయసూరి ప్రాధాన్యం ఇచ్చాడు. అందుకే "పద్యానికి నన్నయ, గ్యానికి చిన్నయ" అనే పేరు వచ్చింది.

చిన్నయసూరి నీతిచంద్రిక రాసినప్పటి నుండి అది విద్యార్థులకు పాఠ్యగ్రంథంగా నిర్ణయింపబడింది. చిన్నయసూరి వచనం, ఆయన రాసిన బాలవ్యాకరణంలోని లక్షణాలకు లక్ష్యగ్రంథంగా పేరు తెచ్చుకుంది.

ఈ పాఠంలోని కథలోని పాత్రలు అన్నీ జంతువులు అయి ఉండడం ఒక ప్రత్యేకత. చిన్న పిల్లలకు ఇష్టమయిన జంతువుల కథల ద్వారా నీతులు చెప్పించడం మరో ప్రత్యేకత. సంభాషణల ద్వారా నాటకీయతగా కథను సూరి నడిపించాడు. <u>ఉదా:</u> "ఎక్కడి యెలుక? ఎక్కడ చిలుక కొయ్య". కథను చెప్పడంలో ఒక విధమైన సమత, వేగం ఉన్నాయి చూడండి. "ధనము గలవాడె బలవంతుడు. ధనము గలవాడె పండితుడు. ధనము లేనివాని జీవనమేల?" వంటివి. ఇందులో చక్కని నీతులు చెప్పబడ్డాయి. చూడండి.

1) దారిద్ర్యము కంటె మరణము మేలు.
2) ధనము గలవాడె పండితుడు
3) సత్సంగతి కంటె మేలేదియు లేదు.
4) అనృతమాడుట కంటె మౌనము మేలు.
5) ధనలోభము సర్వాపదలకు మూలము – మొ॥నవి.

ఈ కథారచనలో ప్రాతపదములు వాడబడ్డాయి.

1) పరివ్రాజకుడు (సన్యాసి) (2) చెడగరపుబోద (చెడ్డసన్యాసి) (3) కాణాచి (చిరకాల వాసస్థానము) (4) పాతకాపు మొ॥నవి.

చిన్నయ వచన రచనా శైలి, ఆ రోజులలో పండితుల ప్రశంసలు అందుకుంది. చిన్నయసూరి తెలుగు, సంస్కృతములలో మహాపండితుడు.

**5. ఈ కథను ఓ చిన్న నాటికగా మలచండి.**

జ. నాటికలో పాత్రలు (1) హిరణ్యకుడు (ఎలుక) (2) చూడాకర్ణుడు (3) వీణాకర్ణుడు (4) మంథరుడు (తాబేలు)

**1వ రంగం (మంథరుడి నివాసంలో)**

హిరణ్యకుడు : మిత్రమా! మంథరా! నేను నిర్జనారణ్యంలో ఉండడానికి కారణం అడిగావు కదా! చెపుతా విను.

మంథరుడు : హిరణ్యకా! చెప్పు వింటా.

హిరణ్యకుడు : పూర్వం నేను చూడాకర్ణుడు అనే సన్యాసి ఇంట్లో ఉంటూ, అతడు చిలుక కొయ్యకు తగిలించిన భిక్షాపాత్రలోని అన్నాన్ని తినేవాడిని – ఒక రోజున ఏమయిందంటే!

**వెనుకటి కథ – 2వ రంగం (చూడాకర్ణుడి ఇల్లు, చూడాకర్ణుడు, వీణాకర్ణుల సంభాషణ)**

వీణాకర్ణుడు : చూడాకర్ణుడా! ఏమిటి? కఱ్ఱతో కొడుతూ, బెదిరిస్తున్నావు?

చూడాకర్ణుడు : ఇక్కడ నాకు హిరణ్యకుడు అనే ఎలుక బాధ ఎక్కువయ్యింది. చిలుక కఱ్ఱకు తగిలించిన అన్నాన్ని రోజూ అది తినేస్తోంది.

వీణాకర్ణుడు : ఎక్కడి ఎలుక? ఎక్కడి చిలుక కొయ్యి? ఎలుకకు ఇంత ఎత్తు ఎగిరే శక్తి రావడానికి ఏదో కారణం ఉండి ఉంటుంది.

చూడాకర్ణుడు : అవును. ఉండు దీని కన్నం తవ్వి చూస్తా. (కన్నం తవ్వి, హిరణ్యకుడి ధనాన్ని చూడాకర్ణుడు అపహరించాడు)

**3వ రంగం (చూడాకర్ణుడి ఇంటిలో హిరణ్యకుడు నిస్సత్తువుగా తిరుగుతూ ఉంటాడు. దానిని చూచి)**

చూడాకర్ణుడు : ఇప్పుడు ఈ ఎలుక మెల్లిగా తిరుగుతోంది. దీని పూర్వ శక్తి అంతా పోయింది. ధనం ఉన్నవాడే బలవంతుడు. ధనము లేని వాడి జీవితం వ్యర్థం.

హిరణ్యకుడు (చూడాకర్ణుడి మాటలు, విని, తనలో తాను)

: నేను ఇంక ఇక్కడ ఉండను. ధనలోభం సర్వాపదలకు మూలం. దైవానుకూల్యం లేనప్పుడు వనవాసమే మంచిది. (ఇంతలో చూడాకర్ణుడు ఎలుకపై కఱ్ఱ విసిరాడు)

హిరణ్యకుడు (కఱ్ఱదెబ్బ తప్పించుకొని తనలో తాను)

: ఈ ఇల్లు నా తాతముత్తాతలు సంపాదించిన కాణాచి కాదు. ఈ సన్న్యాసి కఱ్ఱదెబ్బలు తింటూ ఇక్కడ ఉండడం ఎందుకు? హాయిగా నిర్జనారణ్యంలో ఉంటాము. దేవుడే నన్ను కాపాడతాడు. (అడవిలోకి వెళ్ళిపోయాడు)

4వ రంగం (మంథరుని నివాస స్థానం)

హిరణ్యకుడు : నా కథ విన్నావు కదా మిత్రమా! మంథరా! నీ ఆశ్రయం నాకు స్వర్గంలా ఉంది. సత్సాంగత్యం కంటె లోకంలో మంచిది లేదు.

మంథరుడు : ధనం నిత్యం కాదు. నీవు అతిగా కూడబెట్టావు. అది మంచిది కాదు. సరే! మనందరం కలిసి ఉందాం!

హిరణ్యకుడు : నేను ధన్యుడిని నీ మాటలు నాకు అమృతంలా ఉన్నాయి.

6. మంథరుని మాటలను మీరు సమర్థిస్తారా? ఎందుకు?

జ. మంథరుడు "ధనము, యౌవనము, నిత్యములు కావనీ, జీవితం బుడగవంటిదనీ సత్యము చెప్పాడు. ధనము ఏదో రకంగా పోవచ్చు. వయస్సు తరిగిపోయి, మరణం వస్తుంది. ప్రాణం, నీటి మీద బుడగలా ఎప్పుడయినా పోవచ్చు. ఇవన్నీ కఠోర సత్యములు.

అందువల్ల బుద్ధిమంతుడు ధనము, యౌవనము, ప్రాణము ఉన్నప్పుడే ధర్మములు చేయాలి. లేకపోతే తరువాత బాధపడవలసి వస్తుంది. కాబట్టి మంథరుని మాటలను, నేను గట్టిగా సమర్థిస్తాను.

**భాషాంశాలు**

**1. క్రింది వాక్యాలకు అర్థాన్ని మీ సొంత పదాల్లో వ్రాయండి.**

అ) బుద్ధిహీనత వలన సమస్త కార్యములు నిదాఘనదీపూరములట్లు వినాశము నొందును.

జ. అర్థం : తెలివి తక్కువతనం వల్ల అన్ని పనులూ వేసవికాలంలో నదులలోని నీరులా నశిస్తాయి.

ఆ) ధనమును బాసిన క్షణముననే లాతివాఁడగును.

జ. డబ్బు పోగానే మనిషి పరాయివాడవుతాడు.

ఇ) పరధనాపహరణము కంటె దిరియుట మంచిది.

జ. ఇతనేల డబ్బు దొంగతనం చేయడం కంటె ముష్టెత్తుకోవడం మంచిది.

ఈ) ఉదరముకయి పరుల గోజక ప్రాప్త లాభమునకు సంతోషించు వాడొక్కడు లోకమందు ధన్యుడు.

జ. పొట్టకూటికోసం పక్కవాళ్లను పీడించుకుతినక, దొరికినదానితో సంతోషపడే వాడు ఒక్కడే లోకంలో ధన్యుడు.

**2. క్రింది పదాలకు ప్రకృతి – వికృతులను పాఠం నుండి వెతికి ఆ వాక్యాలను వ్రాయండి.**

అ) బోనం

జ. బోనం (వికృతి) – భోజనము (ప్రకృతి)

పాఠంలో వాక్యం : అతడు తాను భోజనము చేసి మిగిలిన వంటకము భిక్షాపాత్రలో పెట్టి చిలుక కొయ్యమీద నుంచి నిద్రపోవును.

ఆ) శబ్దం

జ. శబ్దం (ప్రకృతి) – సద్దు (వికృతి)

పాఠంలో వాక్యం : నేను సద్దు చేయక దానిమీద కెగిరి ప్రతి దినము ఆ వంటకము భక్షించి పోవుచుందును.

ఇ) కర్జం

జ. కర్జం (వికృతి) – కార్యము (ప్రకృతి)

పాఠంలో వాక్యం : బుద్ధిహీనత వలన సమస్త కార్యములు నిదాఘనదీపూరములట్లు వినాశము నొందును.

ఈ) గీము

జ. గీము (వికృతి) – గృహము (ప్రకృతి)

పాఠంలో వాక్యం : పుత్రమిత్రవిరహితుని గృహమును, మూర్ఖుని చిత్తమును శూన్యములు.

ఉ) గారవం

జ. గారవం (వికృతి)

పాఠంలో వాక్యం : యాచనావృత్తి సమస్త గౌరవమును హరించును.

ఊ) చట్టం

జ. చట్టం (వికృతి) – శాస్త్రము (ప్రకృతి)

పాఠంలో వాక్యం : వాడే సర్వశాస్త్రములు చదివినవాడు.

ఋ) దమ్మము

జ. దమ్మము (వికృతి) – ధర్మము (ప్రకృతి)

పాఠంలో వాక్యం : వాడే సర్వ ధర్మము లాచరించిన వాడు.

ౠ) సంతసం

జ. సంతసం (వికృతి)

పాఠంలో వాక్యం : ఉదరముకయి పరుల గోజక ప్రాప్త లాభమునకు సంతోషించు వాడొక్కడు లోకమందు ధన్యుడు.

పాఠంలోని మరికొన్ని ప్రకృతి వికృతులు (అదనం)

| ప్రకృతి | – | వికృతి |
|---|---|---|
| పట్టణము | – | పట్నము |
| సన్న్యాసి | – | సన్నాసి |
| ఆహారము | – | ఓగిరము |
| శూన్యము | – | సున్న |
| పుణ్యము | – | పున్నెము |
| భాగ్యము | – | బాగెము |
| యముడు | – | జముడు |

**3. ఈ క్రింది వాక్యాలు చదవండి. వ్యుత్పత్త్యర్థాలకు తగిన పదాలు వ్రాయండి.**

అ) పున్నామ నరకము నుండి రక్షించువాడు

జ. పుత్రుడు

ఆ) దేహాన్ని ధరించినవాడు

జ. దేహి

ఇ) ఐశ్వర్యము ఉన్నవాడు

జ. ఈశ్వరుడు

## వ్యాకరణాంశాలు

**1. ఈ క్రింది వాక్యాల్లోని సంధి పదాలను గుర్తించి, వాటిని విడదీయండి. అవి ఏ సంధులో సూత్రయుక్తంగా తెల్పండి.**

అ) అందు జూడాఁకర్ణుడను పరివ్రాజకుఁడు గలడు.

ఆ) తడవులఁబట్టి ఈ యెలుక విడువక వాసము చేయుచున్నది.

పై వాక్యాలలో సరళాదేశ, గసడదవాదేశ, ఉత్వసంధులు, యడాగమము ఉండడాన్ని గమనించారు కదా! ఈ పాఠంలో సరళాదేశ, గసడదవాదేశ సంధి పదాలు ఇంకా ఏమున్నాయో గుర్తించి, సంధి సూత్రాలను వ్రాయండి.

జ. సరళాదేశసంధి

| | | | | |
|---|---|---|---|---|
| 1) అందుఁ జూడాకర్ణుఁడు | = అందున్ | + చూడాకర్ణుడు | = | సరళాదేశసంధి |
| 2) తడవులఁబట్టి | = తడవులన్ | + పట్టి | = | సరళాదేశసంధి |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 3) భిక్షాపాత్రలోఁబెట్టి | = | భిక్షాపాత్రలోన్ | + | పెట్టి | = | సరళాదేశసంధి |
| 4) కట్టితోఁదట్టు | = | కట్టితోన్ | + | తట్టు | = | సరళాదేశసంధి |
| 5) త్రవ్విచూచెదఁగాక | = | త్రవ్వి చూచెదన్ | + | కాక | = | సరళాదేశసంధి |
| 6) సంపాదించుకొనఁజాలక | = | సంపాదించుకొనన్ | + | చాలక | = | సరళాదేశసంధి |
| 7) వసింపఁదగదు | = | వసింపన్ | + | తగదు | = | సరళాదేశసంధి |
| 8) ప్రకాశింపఁజేయఁదగదు | = | ప్రకాశింపన్ | + | చేయన్ + తగదు | = | సరళాదేశసంధి |
| 9) నన్నుఁగట్టితో | = | నన్నున్ | + | కట్టితో | = | సరళాదేశసంధి |
| 10) ఇంకఁదావు | = | ఇంకన్ | + | తావు | = | సరళాదేశసంధి |
| 11) పశ్చాత్తాపముఁబొంది | = | పశ్చాత్తాపమున్ | + | పొంది | = | సరళాదేశసంధి |

**గసడదవాదేశ సంధి పదాలు**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) పెట్టువోతలు | = | పెట్టు | + | పోతలు | = | గసడదవాదేశ సంధి |
| 2) కట్టెమోదులువడి | = | కట్టెమోదులు | + | పడి | = | గసడదవాదేశ సంధి |
| 3) కాయగసురులు | = | కాయ | + | కసురు | = | గసడదవాదేశ సంధి |
| 4) నిత్యములుగావు | = | నిత్యములు | + | కావు | = | గసడదవాదేశ సంధి |

**2. ఈ క్రింది పదాలకు విగ్రహవాక్యాలు వ్రాసి, సమాసాలను పేర్కొనండి.**

| సమాస పదం | విగ్రహవాక్యం | సమాసం పేరు |
|---|---|---|
| అ) చంపకవతి పట్టణము | – చంపకవతి అనే పేరుగల పట్టణము | – సంభావనా పూర్వపద కర్మధారయం |
| ఆ) మహాభాగ్యము | – గొప్పదయిన భాగ్యము | – విశేషణ పూర్వపద కర్మధారయం |
| ఇ) సేవావృత్తి | – సేవచేయుట అనే వృత్తి | – రూపక సమాసము |
| ఈ) పదాబ్జములు | – అబ్జముల వంటి పదములు | – ఉపమాన ఉత్తరపద కర్మధారయం |
| ఉ) కలువకన్నులు | – కలువల వంటి కన్నులు | – ఉపమాన పూర్వపద కర్మధారయం |
| ఊ) మామిడిగున్న | – గున్నయైన మామిడి | – విశేషణ ఉత్తరపద కర్మధారయం |
| ఎ) మృదుమధురము | – మృదువైనదీ, మధురమైనదీ | – విశేషణ ఉభయపద కర్మధారయం |

**3. పుంప్వాదేశసంధి**

**ఈ క్రింది పదాలు విడదీయండి. మార్పును గమనించండి.**

| | | | | |
|---|---|---|---|---|
| ఉదా: అచ్చపు పూలతోట | = | అచ్చము | + | పూలతోట |
| అ) నీలపుగండ్లు | = | నీలము | + | గండ్లు |
| ఆ) ముత్తెపుసరులు | = | ముత్తెము | + | సరులు |
| ఇ) సరసపుమాట | = | సరసము | + | మాట |

పైన పేర్కొన్న వాటిలో రెండు మార్పులను గమనించవచ్చు.

అ) మొదటి పదాల్లో 'ము' వర్ణం లోపించింది.

ఆ) ప్రతి సంధిలోనూ మొదటిపదం విశేషణాన్ని తెలుపుతుంది.

మొదటిపదం విశేషణం అయితే ఆ సమాసాలను "విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం" అంటారని మీకు తెలుసు. అంటే ఈ సంధి కర్మధారయ సమాసాల్లో ఏర్పడుతుందని తెలుస్తుంది. అంటే......

కర్మధారయ సమాసాల్లో మువర్ణకానికి బదులు పు,ంపులు వస్తే దాన్ని "పుంప్వాదేశ సంధి" అంటారు. 'ము' వర్ణ స్థానాన్ని 'పు' వర్ణం ఆక్రమిస్తుంది. దీన్నే వ్యాకరణ పరిభాషలో "ఆదేశం" అంటారు.

**అభ్యాసం**

**1. ఈ క్రింది పదాలను విడదీసి సంధి సూత్రాన్ని సరిచూడండి.**

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| అ) సింగపుకొదమ | – సింగము | + | కొదమ | = | పుంప్వాదేశసంధి |
| ఆ) ముత్యపుచిప్ప | – ముత్యము | + | చిప్ప | = | పుంప్వాదేశసంధి |
| ఇ) కొంచెపునరుడు | – కొంచెము | + | నరుడు | = | పుంప్వాదేశసంధి |


www.sakshieducation.com

**4. వచనంలో శైలీభేదం**

**క్రింది వాక్యాలు చదవండి. భేదాలు గమనించండి.**

అ) ఆ పరివ్రాజకుడు సెప్పగా విని మిక్కిలి ఖిన్నుడనయితిని

ఆ) ఆ సన్యాసి చెప్పగా విని చాలా బాధపడ్డాను.

ఇ) ఆ సన్యాసి చెప్పింది యిని శానా దుక్కమొచ్చింది.

మొదటి వాక్యం, ప్రాచీన శైలిని తెలుపుతున్నది.

రెండవ వాక్యం, శిష్టవ్యవహార శైలిని అనుసరించి ఉంది.

మూడవ వాక్యం, మాండలిక పద్ధతికి లోబడి ఉన్నది.

కాలాన్ననుసరించి, ప్రాంతాన్ననుసరించి, సందర్భాన్ని బట్టి భాషను ఉపయోగించే విధానంలో మార్పు జరుగుతుంది. ఇది భాషలో వైవిధ్యమే కాని, ఒకటి ఎక్కువ, రెండోది తక్కువ అనే సంకుచిత దృష్టితో చూడకూడదు.

**అభ్యాసం**

**క్రింది వాక్యాలను ఆధునిక వ్యవహారశైలిలోకి, స్థానిక మాండలిక శైలిలోకి మార్చండి. (ఈ మార్పులు చేసేటప్పుడు 'ము' వర్ణాలు, బిందుపూర్వక 'బు' వర్ణాలు (ంబు), యడాగమాలు, క్రియారూపాలు (చేయును, జరుగును, చూడుము.... వంటివి) మారడాన్ని గమనించండి.**

అ) వివేకహీనుడయిన ప్రభువును సేవించుటకంటె వనవాసముత్తమము.

జ. 1) వివేకం లేని ప్రభువును సేవించడం కంటె వనవాసం ఉత్తమం. (ఆధునిక వ్యవహార శైలి)

2) తెలివితక్కువ రాజును కొలవడం కన్న అడవిలో ఉండడం మంచిది. (స్థానిక మాండలిక శైలి)

ఆ) ఎలుక ప్రతి దినము చిలుక కొయ్యమీంది కెగిరి పాత్రమునందున్న యన్నము భక్షించిపోవుచున్నది.

జ. 1) ఎలుక ప్రతిరోజూ చిలక్కొయ్యమీదికి ఎగిరి పాత్రలో ఉన్న అన్నం భక్షించి పోతోంది. (ఆధునిక వ్యవహారశైలి)

2) ఎల్క నిత్తెం చిలక్కొయ్య పైకెగిరి పాత్రలో అన్నం తింటోంది.

ఇ) బుద్ధిహీనత వలన సమస్త కార్యములు నిదాఘనదీపూరములట్లు వినాశము నొందును.

జ. 1) బుద్ధితక్కువ వల్ల కార్యాలన్నీ వేసవికాలపు నదిలో నీళ్ళలా నశిస్తాయి.

2) తెలివిలేకపోడం మూలాన, పన్లన్నీ ఏసంకాలం ఏటిలో నీళ్ళలా ఎండుతాయి.

**అదనపు సమాచారం**

1. సవర్ణదీర్ఘసంధి

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) యాతనావహము | = | యాతనా | + | ఆవహము | = | సవర్ణదీర్ఘసంధి |
| 2) దైవానుకూల్యము | = | దైవ | + | ఆనుకూల్యము | = | సవర్ణదీర్ఘసంధి |
| 3) ధనాపహరణము | = | ధన | + | అపహరణము | = | సవర్ణదీర్ఘసంధి |
| 4) స్వాశ్రయము | = | స్వ | + | ఆశ్రయము | = | సవర్ణదీర్ఘసంధి |
| 5) సర్వాపదలు | = | సర్వ | + | ఆపదలు | = | సవర్ణదీర్ఘసంధి |
| 6) కర్మానురూపము | = | కర్మ | + | అనురూపము | = | సవర్ణదీర్ఘసంధి |
| 7) శిలాంతరాళము | = | శిలా | + | అంతరాళము | = | సవర్ణదీర్ఘసంధి |
| 8) జీవనార్థము | = | జీవన | + | అర్థము | = | సవర్ణదీర్ఘసంధి |
| 9) వచనామృతము | = | వచన | + | అమృతము | = | సవర్ణదీర్ఘసంధి |
| 10) శోకాగ్ని | = | శోక | + | అగ్ని | = | సవర్ణదీర్ఘసంధి |

2. గుణసంధి :

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) చిరకాలోపార్జితము | = | చిరకాల | + | ఉపార్జితము | = | గుణసంధి |
| 2) సత్త్వోత్సాహములు | = | సత్త్వ | + | ఉత్సాహములు | = | గుణసంధి |
| 3) అతిసంచయేచ్ఛ | = | అతిసంచయ | + | ఇచ్ఛ | = | గుణసంధి |

3. పుంప్వాదేశసంధి :

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) చెడగరపుబోడ | = | చెడగరము | + | బోడ | = | పుంప్వాదేశసంధి |

4. శ్చుత్వసంధి :

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) యావజ్జీవము | = | యావత్ | + | జీవము | = | శ్చుత్వసంధి |

www.sakshieducation.com

5. ఏమ్యాది సంధి :

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) ఏమది | = | ఏమి | + | అది | = | ఏమ్యాది సంధి |
| 2) ఏమయినను | = | ఏమి | + | అయినను | = | ఏమ్యాది సంధి |

6. పడ్వాది సంధి :

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1) ప్రయాసపాటు | = | ప్రయాసము | + | పాటు | = | ప్రయాసపాటు |
| 2) ఆయాసంపాటు | = | ఆయసము | + | పాటు | = | ఆయాసంపాటు |

**ఈ క్రింది సమాసాలకు విగ్రహవాక్యాలు వ్రాసి, సమాస నామాలు (పాఠములో ముఖ్యమైనవి) వ్రాయండి.**

**ఆ) సమాసములు**

| సమాస పదం | విగ్రహవాక్యం | సమాసం పేరు |
|---|---|---|
| 1) సత్త్వోత్సాహములు | – సత్త్వమును, ఉత్సహమును | – ద్వంద్వ సమాసం |
| 2) జవసత్త్వములు | – జవమును, సత్త్వమును | – ద్వంద్వ సమాసం |
| 3) బంధుమిత్రులు | – బంధువులును, మిత్రులును | – ద్వంద్వ సమాసం |
| 4) పెట్టుపోతలు | – పెట్టు, పోత | – ద్వంద్వ సమాసం |
| 5) తాతముత్తాతలు | – తాతలును, ముత్తాతలును | – ద్వంద్వ సమాసం |
| 6) కాయకసురులు | – కాయయు, కసురును | – ద్వంద్వ సమాసం |
| 7) ధనహీనుడు | – ధనముచేత హీనుడు | – తృతీయా తత్పురుష సమాసం |
| 8) వివేకహీనుడు | – వివేకముచే హీనుడు | – తృతీయా తత్పురుష సమాసం |
| 9) దైవానుకూల్యము | – దైవము యొక్క ఆనుకూల్యము | – షష్ఠీ తత్పురుష సమాసం |
| 10) కుసుమ స్తబకము | – కుసుమముల యొక్క స్తబకము | – షష్ఠీ తత్పురుష సమాసం |
| 11) ధనాపహరణము | – ధనము యొక్క అపహరణము | – షష్ఠీ తత్పురుష సమాసం |
| 12) యమలోకము | – యముని యొక్క లోకము | – షష్ఠీ తత్పురుష సమాసం |
| 13) శిలాంతరాళము | – శిల యొక్క అంతరాళము | – షష్ఠీ తత్పురుష సమాసం |
| 14) అమృత తుల్యము | – అమృతముతో తుల్యము | – తృతీయా తత్పురుష సమాసం |
| 15) ధనలోభము | – ధనమందు లోభము | – సప్తమీ తత్పురుష సమాసం |
| 16) సజ్జన సంగతి | – సజ్జనుల యొక్క సంగతి | – షష్ఠీ తత్పురుష సమాసం |
| 17) మహాభాగ్యము | – మహా అయిన భాగ్యము | – విశేషణ పూర్వపద కర్మధారయం |
| 18) సర్వశ్రేయములు | – స్వములయిన శ్రేయములు | – విశేషణ పూర్వపద కర్మధారయం |
| 19) సమస్త కార్యములు | – సమస్తమైన కార్యములు | – విశేషణ పూర్వపద కర్మధారయం |
| 20) అనృతము | – ఋతము కానిది | – నఞ్ తత్పురుష సమాసం |
| 21) రెండు ఫలములు | – రెండైన ఫలములు | – ద్విగు సమాసం |
| 22) మిత్రలాభము | – మిత్రుల వలన లాభము | – పంచమీ తత్పురుష |
| 23) సంచయేచ్ఛ | – సంచయమునందు ఇచ్ఛ | – సప్తమీ తత్పురుష సమాసం |

**పర్యాయ పదాలు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) ఎలుక | : | 1) మూషికం | 2) ఆఖనికం | 3) ఖనకం | |
| 2) సన్యాసి | : | 1) పరివ్రాజకుడు | 2) భిక్షువు | 3) బోడ | 4) యతి |
| 3) ధనము | : | 1) అర్థం | 2) ద్రవ్యం | 3) విత్తం | 4) ధనం |
| 4) అన్నము | : | 1) వంటకం | 2) కూడు | 3) బువ్వ | |
| 5) బుద్ధి | : | 1) ప్రజ్ఞ | 2) మతి | 3) ప్రజ్ఞానం | 4) మేధ |

**నానార్థాలు (పాఠములో ముఖ్యమైనవి)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) వాసము | : | 1) వెదురు | 2) బట్ట | 3) ఇల్లు | 4) కాపురం |
| 2) పాత్రము | : | 1) గిన్నె | 2) వేషధారణ | 3) యోగ్యత | |
| 3) పొడవు | : | 1) ఎత్తు | 2) నిడివి | 3) రూపం | |
| 4) నిమిత్తము | : | 1) కారణం | 2) శకునము | 3) గుఱి | |
| 5) తడవు | : | 1) ఆలస్యం | 2) కాలం | 3) అవకాశం | |

| | | | | |
|---|---|---|---|---|
| 6) నామము | : | 1) పేరు | 2) బొట్టు | 3) ప్రాతిపదిక |
| 7) ప్రభువు | : | 1) స్వామి | 2) సమర్థుడు | 3) నణతీబీఱఎఱ |
| 8) ధర్మము | : | 1) న్యాయం | 2) విల్లు | 3) స్వభావం |
| 9) ప్రాణము | : | 1) జీవుడు | 2) గాలి | 3) చైతన్యం |
| 10) పుణ్యము | : | 1) సుకృతం | 2) ఆకాశం | 3) నీరు |
| 11) ఫలము | : | 1) పండు | 2) ప్రయోజనం | 3) సంతానం |
| 12) వనము | : | 1) అడవి | 2) నీరు | 3) గుంపు |
| 13) లోకము | : | 1) జనం | 2) స్వర్గం వంటి లోకము | 3) చూపు |
| 14) మిత్రుడు | : | 1) స్నేహితుడు | 2) సూర్యుడు | |
| 15) మూర్ధము | : | 1) తల | 2) నొసలు | 3) శిఖరం |
| 16) శాస్త్రము | : | 1) తర్కము మొదలయిన శాస్త్రములు | 2) చట్టం | 3) ఆజ్ఞ |
| 17) ఆశ | : | 1) దిక్కు | 2) కోరిక | |
| 18) ఉదరము | : | 1) కడుపు | 2) నడుము | 3) యుద్ధం |
| 19) గృహము | : | 1) ఇల్లు | 2) భార్య | 3) గృహస్థాశ్రమం |
| 20) క్షణము | : | 1) గడియలో ఆరవ వంతు | 2) సమయం | 3) ఉత్సవము |
| 21) జీవనము | : | 1) బ్రతుకుట | 2) గాలి | 3) నీరు |
| 22) గౌరవము | : | 1) బరువు | 2) గొప్పదనము | 3) మన్నన, మర్యాద |
| 23) బలము | : | 1) సత్తువ | 2) సైన్యం | 3) బలాత్కారం |

* * *

www.sakshieducation.com